


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం| 05 నవంబరు 2025

పేజీలు 8


## ప్రపంచ శాంతి కోసం చేసే
# ఫలితాలు అమోఘం..

- కర్నూలు కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి
- శ్రీ కృష్ణ కాలచక్రం విశ్వయాగంలో పాల్గొన్న కలెక్టర్ ,ఎస్‌పి, ఎమ్మెల్యే
- వివాహేతరులకు ప్రత్యేక యాగం
- శ్రీ సుబ్రమణ్యేశ్వర,చండీ హెూమం
- అభయాంజనేయ స్వామికి లక్ష తమలపాకుల అర్చన
- గోవిందనామ స్మరణతో పట్టణ వీధులు

2లో



విశ్వమాగంలో పాల్గొన్న కలెక్టర్ , ఎస్‌పి, ఎమ్మెల్యే



శ్రీశైలం ఆలయం

దీపం..జ్ఞానానికి చిహ్నం. ఐశ్వర్యానికి సంకేతం.సంపద ఆనందాలకు ప్రతీక.అటువంటి దీపానికి అత్యంత ప్రాధాన్యత ఉన్న మాసం కార్తీక మాసం.ఈ మాసంలో 30 రోజులూ పుణ్యదినాలే. అటువంటి విశిష్టమైన మాసంలో జరిగే ఉత్సవం.. 'జ్వాలాతోరణోత్సవం' .జ్వాల అంటే మంట.జ్వాలాలతో తోరణాన్ని ఏర్పాటు చేసి జరిపే ఉత్సవమే జ్వాలా తోరణోత్సవం.ఈ ఉత్సవాన్ని కార్తీకపౌర్ణమి రోజున శివాలయాల్లో నిర్వహించడం సంప్రదాయం.ఇందులో భాగంగానే బుధవారం శ్రీశైల మహా క్షేత్రంలో జ్వాలా తోరణోత్సవం నిర్వహించనున్నారు.

## జ్వాలాతోరణం..
# సర్వపాపహరణం

- నేడు శ్రీశైలంలో కార్తీక పౌర్ణమి వేడుకలు
- దేదీప్యమానంగా జ్వాలాతోరణోత్సవం
- లక్ష దీపోత్సవం - పుష్కరిణి హారతి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం శ్రీశైల ఆలయం ఎదురుగా గంగాధర మండపం వద్ద జ్వాలా తోరణోత్సవం నిర్వహిస్తారు. అధిక సంఖ్యలో భక్తులు ఉత్సవాన్ని దర్శించేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నేతితో తడిపిన నూలు ఒత్తులను ఏర్పాటు చేసి వెలిగిస్తారు. ఇది తోరణంగా వెలుగుతుంది. తోరణంలో కాలిన నూలు ఒత్తుల నుండి వచ్చిన భస్మాన్ని భక్తులు నుదుట ధరించడం ఎంతోవిశేషంగా భావిస్తారు. దీని వల్ల ఆయుష్షు, ఐశ్వర్యం లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఉత్సవంలో భాగంగా శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా విశేష పూజాధికాలను నిర్వహించి, పల్లకీలో కొలువుంచి జ్వాలాతోరణం చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణ చేయిస్తారు.

మిగతా 2లో



జ్వాలాతోరణం నిర్వహిస్తున్న దృశ్యం



శ్రీ మఠం ప్రాంగణంలో జిల్లా ఎస్పీ

# లక్ష దీపోత్సవం ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ ఆరా..

### శ్రీమఠంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** ప్రముఖ అధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయం లోని శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో లక్ష దీపోత్సవం కార్యక్రమంపై జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆరా తీశారు. మంగళవారం స్థానిక మఠంకు చేరుకున్న జిల్లా ఎస్పీకి మఠం ధార్మిక అధికారి శ్రీపతాచార్, సహాయక పిఆర్ఓ హొన్నాళ్ళి వ్యాసరాజాచార్, ఎస్.ఐ శివాంజల్ సిబ్బందితో స్వాగతం పలికారు. ముందుగా వారు గ్రామ దేవత మంచాలమ్మ దేవిని దర్శించుకొని రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జిల్లా ఎస్పీకి మఠం దివాన్ శేష వస్త్రం, ఫలమంత్రాక్షితలు, స్వామివారి మెమోంటో అందజేసి ఆశీర్వాదించారు. ఈ సందర్భంగా నవంబర్ 05వ తేదిన

మిగతా 2లో

# నేడు కార్తీక పౌర్ణమి

- అఖండ జ్యోతులతో వెలగనున్న దేవాలయాలు
- శివునికి, గంగాదేవికి మహా మంగళ హారతులు



**కర్నూలు కల్చరల్ మేజర్ న్యూస్ :** నేడు కార్తీక పౌర్ణమి కావడంతో నగరంలో వెలిసిన అన్ని దేవాలయాల్లో భక్తులు అఖండ జ్యోతులు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ప్రతి అట కార్తీకమాసంలో పౌర్ణమి నాడు వచ్చే రోజును కార్తీక పౌర్ణమి పండుగను ప్రజలు జరుపుకుంటారు. కార్తీక్ పౌర్ణమి నాడు పూజలు ఉపవాసాలు దీపారాధన నది స్నానం తప్పక చేయడం ఆనవాయితీ. ముఖ్యంగా నగరంలో వెలసిన శివాలయాలలో సాయంత్రం ఐదు గంటలు ఉంది ప్రమిదలు నూనెలు ఒత్తులు తో దీపాలు వెలిగించి ఆ శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు.

మిగతా 2లో



కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్న మహిళలు (ఫైల్‌ఫోటో)

## రైతుల కష్టం
# సముద్రమాయే..!!

- ఎండబెట్టిన మొక్కజొన్న తడిసిపోయే..
- తుఫాను నష్టపరిహారం ఎప్పుడు..?

2లో



## శ్రీశైలంలో విరిగిపడిన
# కొండ చరియలు

- భయాందోళన చెందుతున్న పాతాళగంగ వాసులు



2లో

# నేడు కార్తీక పౌర్ణమి

(మొదటి పేజీ తరువాయి)

ఉదయాన్నే అన్ని ఆలయాలను పూజారులు పండితులు శుభ్రం చేసి దేవత ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించెదరు. నియమనిష్టాలతో ఆలయాలు దేవతమూర్తులకు పాలాభిషేకం, రుద్రాభిషేకం రుద్ర పూజ లక్ష్మ బిల్వ దళ పూజ లక్ష పత్రి పూజ అమ్మవారికి లక్ష కుంకుమార్చన పూజలు పూజారులు నిర్వహించెదరు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొంటారు. ప్రత్యేకంగా మహిళలు పెద్ద ఎత్తున శివాలయాలకు తరలి వచ్చి జ్యోతులు వెలిగించి ఆ శివునికి మహా మంగళహారతులు పట్టేదరు. ఇలా చేయడం వల్ల శివుని అనుగ్రహం తమ కుటుంబాలకు దక్కుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కార్తీక పౌర్ణమి రోజు చేసే పూజకు ప్రత్యేకత ఉంటుంది. ఈరోజు చేసే ఉపవాసానికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. ఉపవాస కూడుకున్న పూజలు చేస్తే శివునికి దీపాల తో ఆరాధన చేస్తే కోటి పూజలతో సమానం అయినా పుణ్యం వస్తుందని భక్తుల నమ్మకం. పౌర్ణమి తీసినాడు 365 వత్తుల తో దీపాలు వెలిగించి ఆ శివుని అనుగ్రహం పొందుతారు. కార్తీక్ పౌర్ణమి రోజున మట్టి దీపాలు పిండి దీపాలు వెలిగించడం ఎంత మంచిది. ప్రతి ఒక్కరు ఓం నమః శివాయ అంటూ 21 సార్లు శివ నామాన్ని జపిస్తే ముక్కోటి దేవతలు ఆశీస్సులు భక్తులకు కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులందరూ శివనామస్మరణంతో ఆలయాలని మారెబ్రికి పోతాయి. వేలాదిగా భక్తులు గంగా నది ఒడ్డుకు చేరి పున్నమి వెలుగులో గంగా నదిలో భక్తులు కార్తీకదీపం వెలిగించి వదులుతారు. ఈ దృశ్యం సూపర్‌లకు కనిపిందిగా ఉంటుంది.

## లక్ష దీపోత్సవం ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ ఆరా..

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో మఠంలో జరగనున్న లక్ష దీపోత్సవంతోపాటు తుంగభద్ర నదీ తీరంలో తుంగా హారతి కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సిఐ రామాంజులు, ఎస్.ఐ శివాంజల్‌లు తగిన భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు.

## శ్రీశైలంలో విరిగిపడిన కొండ చరియలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**శ్రీశైలం క్షేత్రంలోని పాతాళగంగ వద్ద మంగళవారం మధ్యాహ్నం కొండ చరియలు విరిగిపడ్డాయి.రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పాతాళగంగ,రోప్ వే సమీపంలో కొండచరి యలు విరిగిపడ్డాయి. వరుస వర్షాలతో భారీ వృక్షాలు సైతం నేలకొరుగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పిల్చుకున్నారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు తక్షణమే అక్కడికి చేరుకొని జెసిపి సాయంతో తగు చర్యలు చేపట్టారు.కాగా ఆలయ పరిసరాల్లో కొండ చరియలు విరిగి పడటం వారంలో ఇది రెండోసారి. దీంతో ఆ ప్రాంతంలో నివాసం ఉండే ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.

**డ్యాం రహదారిలో పడ్డ బండరాళ్లు :** శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారి డ్యాం సమీపంలో మంగళ వారం మధ్యాహ్నం పెద్ద బండరాళ్లు రహదారిపై జారిపడ్డాయి.గత రెండు రోజులుగా శ్రీశైలం పరిసరాల్లో భారీ వర్షం కురిసింది.ఈ నేపథ్యంలో డ్యాం వ్యూ పాయింట్ సమీపంలో రహదారిపై రాళ్లు పడ్డాయి.ఆ సమయంలో వాహనాల రద్దీ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. శ్రీశైలం ఘాట్ రోడ్‌లో ప్రయాణించేటప్పుడు వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

## ఉల్లాస్ అక్షర ఆంధ్ర వాలంటీర్లకు శిక్షణ..ఎంపిడిఓ



**మాట్లాడుతున్న ఎంపిడిఓ శ్రీనివాసరావు**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉల్లాస్–అక్షర ఆంధ్ర కార్యక్రమం మొక్క ముఖ్య ఉద్దేశాలపై అవగాహన కలిగేందుకు వాలంటీర్లకు శిక్షణ నిర్వహించినట్లు ఎంపిడిఓ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని మహిళా సమాఖ్య భవనం నందు ఉల్లాస్–అక్షర ఆంధ్ర మండల స్థాయి వాలంటీర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంఈఓ వెంకటేశ్వరనాయక్‌లు మాట్లాడుతూ ఉల్లాస్–అక్షర ఆంధ్ర వాలంటీర్ టీచర్లకు కేటాయించిన మహిళలకు అక్షరాస్యతను నేర్పించాలని, చదవడము, వ్రాయడము నేర్పించాలని, నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. కావున ప్రతి మహిళా వాలంటీర్ ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, మండల సమాఖ్య అధ్యక్షురాలు జి.సరోజమ్మ, టి.శాంతకుమారి, కార్యదర్శి మరియు వివిధ గ్రామాలకు చెందిన వాలంటీర్లు, గ్రామైఖ్య సంఘ బుక్ కీపర్లు, ఏపిఎం కృష్ణమూర్తి, సిసిడబ్ల్యు, ఎల్‌సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:**

కొలిమిగుండ్ల మండలం హనుమంత గుండం గ్రామానికి చెందిన దారా రమేష్ (30) అనే వ్యక్తి పురుగుల మందు త్రాగి చనిపోవడం జరిగింది మృతుని తల్లి దారా రాజమ్మ తన కుమారుడు రమేష్ మరణంపై విచారణ చేయాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ తెలిపారు.

# జ్వాలాతోరణం..సర్వపాపహరణం

(మొదటి పేజీ తరువాయి)

**శివపార్వతులతో ముడిపడిన పురాణగాథ :** పూర్వం కృతయుగంలో అమృతం కోసం దేవదా నవులు కలసి క్షీరసాగరాన్ని మథించారట. అందుకు భూమధ్యలో ఉన్న మంధర పర్వతాన్ని కవ్వంగా, కవ్వానికి వాసుకీ సర్పాన్ని తాడుగా చేసుకుని సముద్రంలోకి దించగానే పర్వతం పట్టు తప్పిపడిపోయిందట.దీనితో పర్వతాన్ని పైకి లేపేందుకు శ్రీమహావిష్ణువు కూర్మావతారంలో సాగరంలోకి వెళ్లి తన వీపుతో పర్వతాన్ని ఎత్తగా.. దేవతలు రాక్షసులు కలిసి క్షీరసాగరాన్ని మదించడం ప్రారం భించారు.అందులోనుంచి మొదట హాలాహలం జనించిందట..సకల లోకాలనూ దహించివేయగల కాలకూట విషమైన దానిని పరమశివుడు లోక హితం కోసం సేవించాడని గాథ.దానిని కంఠంలో ఉంచుకోవడంతో శివుడి కంఠం నీలంగా మారింది.దీనిని చూసి భయాందోళనకు గురైన పార్వతీదేవి నాభర్తకు ఏకీడు తగలకుండా ఈ ఆపద నుంచి బయటపడితే..భర్తతో పాటు చిచ్చుల తోరణం కింద మూడుసార్లు నడిచి వస్తాను అని అనుకుందట.తర్వాత శివుడుకి ఎటువంటి ఆపద కలగకపోవడం తో పార్వతీదేవి శివుడితో కలిసి కార్తీక పౌర్ణమి నాడు జ్వాలాతోరణం కింద మూడుసార్లు నడిచినట్లు అప్పటి నుంచి జ్వాలాతోరణోత్సవం ప్రారంభమై నట్లు పురాణ గాథ.

**లక్షదీపోత్సవం - పుష్కరిణి హారతి :** కార్తీక పౌర్ణమి సందర్భంగా పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్సం, పుష్కరిణిహారతిని నిర్వహిస్తోంది.లోక కల్యాణం కోసం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.ఈ దీపోత్సవ కార్యక్రమంలో పుష్కరిణి ప్రాంగణమంతా కూడా దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.అలాగే శ్రీస్వామిఅమ్మవార్లకు,పుష్కరిణికి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇవ్వబడుతాయి.అనంతరం ఓంకార హారతి,నాగహారతి, త్రిశూలహారతి,నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభ హారతి, నక్షత్రహారతి,కర్పూరహారతి సమర్పించబడుతాయి.

## ప్రపంచ శాంతి కోసం చేసే యాగ ఫలితాలు అమోఘం..

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ప్రపంచ శాంతిని కోరుతూ చేపట్లే యాగ పలితాలు భవిష్యత్తు కాలానికి ఎంతో అమోగం అయిన ఫలితాలు అందిస్తాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి పేర్కోన్నారు. ఐదు రోజులుగా ఎమ్మిగనూరు పట్టణంలోని వీవర్స్ కాలనీ మైదానంలో విశ్వశాంతి కోరుతూ తలపెట్టిన శ్రీ కృష్ణ కాలచక్రం విశ్వయాగంలో మంగళవారం 5వ రోజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి, జిల్లా పోలీస్‌బాస్ విక్రాంత్‌పాటీల్, ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఉదయం శ్రీ సుబ్రమణ్యేశ్వర, చండీ హోమాల్లో వారు ఘనంగా పూజలు చేపట్టారు.. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి మాట్లాడుతూ ఎమ్మిగనూరు వాసులు ఎంతో పుణ్యం చేసుకున్నారన్నారు. విశ్వశాంతి కోరుతూ చేపట్టిన ఈ 15 రోజుల యాగ ఫలంతో విశ్వంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవన పయనం కొనాసాగాలనే ఆకాంక్షతో నిర్వహిచడం ఓ బృహత్తర కార్యక్రమంగా అభివర్ణించారు. ఎమ్మెల్యే బివి మాట్లాడుతూ విశ్వశాంతి యాగం ఐదు రోజులు ఎంతో వైభవోపేతంగా చేపట్టామని మిగిలున్న రోజుల్లో కూడా ఎంతో భక్తి సంకల్పంతో యాగాన్ని దిగ్విజయం చెయ్యాలని , ఇందుకు ఎమ్మిగనూరు వాసులు కంకణం కట్టుకోవాలన్నారు. అనంతరం వారికి యాగ నిర్వాహకులు శ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామిజీ ఆశీర్వచనాలు అందించారు. ఉదయం యాగంలో వివాహేతర యువతి, యువకులకు ప్రత్యేక హోమాలతో యాగ పూజలు చేపట్టారు. జయ కృష్ణ.. జయరామ.. జయహో గోవిందా అంటూ పట్టణ వీదులన్నీ గోవిందా నామస్మరణతో పులకించాయి. సాయంత్రం అభయాంజినేయ స్వామికి లక్ష తమలపాలకుతో అర్చన చేపట్టారు. ఎనిమిదేళ్ల లోపు బాలికలకు బాల పూజలు నిర్వహించారు. యాగంలో పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి హోమాలు నిర్వహణలో పాల్గొని పూజలుచేపట్టారు.ఈసందర్భంగాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి బార్గవి, మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డి, సిఐలు శ్రీనివాసులు, చిరంజీవి, ఎస్‌లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


**స్వామీజి ఆశీర్వచనాలు అందుకుంటున్న దృశ్యం**

# రైతుల కష్టం సముద్రమాయే..!!

**పాములపాడు,మేజర్ న్యూస్ :** మండలంలో కురిసిన వర్షాలు రైతుల ఆశలపై నీళ్లు చల్లాయి. ఎండబెట్టిన మొక్కజొన్న, సోయా చిక్కుడు పంటలు వర్షంలో తడిసి ముద్దయ్యాయి. మండలంలోని గ్రామాలంతటా రైతులు వేసిన పంటలు, విత్తనాలు తడవడంతో రైతన్నలు తీవ్ర ఆందోళన చెందుతు న్నారు.ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి వర్షాలు ఎక్కువ కావడంతో రైతులు అల్లాడిపోతున్నారు. పండించిన పంటకు పెట్టిన పెట్టుబడులు తిరిగి రాకముందే తుఫాను వర్షాలు కురిసి రైతులు నష్టపరిహారం ఎప్పుడు వస్తుందో అని ఆశతో ఉన్నారు. ఏడాది అధిక వర్షాలు కురవడంతో పంటలు నీట మునిగిపోయాయి. చేతికొస్తుందని ఆశపడ్డ రైతు తీరా వర్షాల కారణంగా అప్పులఊబిలో మునిగిపోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవాలని, తడిసిన మొక్కజొన్న, సోయా చిక్కుడు పంటలకు గిట్టుబాటు ధరలు నిర్ధారించి, వాటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే దళారి, వ్యాపారుల వల్ల తక్కువ రేటుకు పంటలను కొనుగోలు చేసి ఇంకా నట్టేట ముంచుతారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అక్రమకట్టడాలను తొలగించాలి

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** అక్రమ కట్టడాలను తొలగించాలని ఆర్డీఓ భరత్ నాయక్, తహశీల్దార్ హుసేన్, మేజర్ పంచాయతీ ఈఓ నరసింహుడు, విఆర్ఓ సాగర్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పట్టణం కుమ్మరివీధిలో సర్వే నెంబర్లు 672లో అక్రమంగా కట్టడాలు కట్టారని బాధితులు బోయ సుధాకర్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెవిన్యూ అధికారులకు రెఫర్ చేయడంతో రెవిన్యూ అధికారులు ఆర్డీఓ, తహశీల్దార్, విఆర్ఓలు ఆ వీధికి వెళ్లి విచారణ చేపట్టారు. అధికారులు విచారణ నిమిత్తం బాధితులు బోయ సుధాకర్ ఆధారాలు చూపు లేకపోయారని ఏలాంటి అనుమతులు లేవని అధికారులు తేల్చి చెప్పడం జరిగింది. ఆ స్థలంలో కట్టడాలు కడితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.



## వాల్మీకులను ఎస్టీజాబితాలో చేర్చాలి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు బి.లక్ష్మన్న, ఏపివిబి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి నాయుడులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్ 10వ తేదిన కర్నూలులో జరుగు వాల్మీకి బోయల సంకల్ప దీక్షను జయప్రదం చేయాలని కోరారు. అలాగే సదస్సుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ నాయుడు, అర్జున్, నరసింహులు. పాల్గొన్నారు.



# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి


విరమణ పొందిన ఉద్యోగికి సన్మానిస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని సంచార చికిత్సల జిల్లా నోడల్ అధికారిజగదీష్‌చంద్రారెడ్డి పేర్కొన్నారు. చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ రమణమ్మ పదవి విరమణ ఆత్మీయ అభినందన సభ మంగళవారం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రమణమ్మ తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్దతో పనిచేశారని, వైద్యులు, సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించేవారన్నారు. ఈ సందర్భంగా పలువురు వైద్య సిబ్బంది ఆమె సేవలను కొనియాడారు.అనంతరం పదవి విరమణ పొందిన రమణమ్మ దంపతులను వైద్య,ఆరోగ్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు ఇమ్రాన్,అంజలి,హెల్త్ఎడ్యుకేటర్ విజయభారతి,సూపర్‌వైజర్ రామలింగారెడ్డి,యూడిసి ఖలీల్,స్టాప్‌నర్స్ విజయలక్ష్మి, ఫార్మాసిస్ట్ రాజేష్,ఎంఎల్‌హిచ్‌పిలు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన అంగన్వాడీ ఇంటర్వ్యూలు- ఆదోని ఇంచార్జీ సబ్ కలెక్టర్



మాట్లాడుతున్న ఇంచార్జీ సబ్ కలెక్టర్

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని డివిజన్ పరిధిలో అంగన్వాడి ఇంటర్వ్యూలు ముగిసాయని ఆదోని డివిజన్ ఇంచార్జీ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదోని డివిజన్ సంబంధించి అంగన్వాడి ఇంటర్వ్యూలు నిర్వాహణ జరిగాయి. ఈ సందర్భంగా ఇంచార్జీ సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, డివిజన్లో అంగన్వాడి వర్కర్స్ రెండు ఖాళీలు ఉండగా, 15మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఇంటర్వ్యూకు 15మంది పాల్గొన్నారు. అంగన్వాడి హెల్పర్స్ 26 ఖాళీలు ఉండగా, 62మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 56మంది అభ్యర్థులు పాల్గొనగా, 6మంది గైర్హాజరు అయ్యారన్నారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్టు విజయ్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ సత్యవతి, సిడిపిఓలు ఢిల్లీశ్వరి, నరసమ్మ, రాజేశ్వరి, సఫారున్నిసాబేగం, తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు- ఏఓ జీరా గణేష్



పంట పొలాలను పరిశీలిస్తున్న ఏఓ

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు మీ గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకొని పత్తి అమ్మకాలు జరుపుకోవాలని మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ పిలుపునిచ్చారు. మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోన గ్రామంలో భూమాత రక్షణ కమిటీ శిక్షణ కార్యక్రమంలోభాగంగా, పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఓ జీరా గణేష్, ఎఈఓ తిరుమల్‌రెడ్డిలు మాట్లాడుతూ, భూమి యొక్క సారవంతాన్ని పెంపొందించడం, అలాగే ఎరువుల అక్రమ నిల్వలు రవాణా మరియు మట్టి సేకరణ ద్వారా లభించిన ఫలితాల ప్రకారం ఎరువులు వాడకం వంటి వాటిపై శిక్షణ ఇచ్చారు. అనంతరం పొలం పిలుస్తుంది కార్యక్రమంలోభాగంగా, పత్తి పంటను పరిశీలించి దిగుబడి గురించి చర్చించారు. పంచాయతీ కార్యదర్శి రైతులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన ఆళ్లగడ్డ శిల్పకళాకారులు


వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మను మంగళవారం ఆళ్లగడ్డ కు చెందిన శిల్ప కళాకారులు మర్యాదపూర్వకంగా కలిసి శిల్పులు, ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఆళ్లగడ్డ విశ్వ బ్రాహ్మణ సంఘం తరఫున శిల్పులుఎదుర్కొంటున్న సమస్యలను ఆమెకు నివేదిం చారు.శారద శిల్పకళా మందిరం వ్యవస్థాపకులు దురుగడ్డ రవీంద్ర చారి కుమార్తె భువనేశ్వరి మరియు శ్రీ కాళికామాత మహిళా కమిటీ అధ్యక్షురాలు దురుగడ్డ అనురాధ మరియు మహిళా కమిటీ సభ్యులు మరియు ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు వడ్ల కృష్ణమాచారి, ఆలయ కమిటీ సభ్యులు బాణాల పుల్లయ్యచంద్రఆచారి వడ్ల వీర భద్ర ఆచారి శిల్పి నందికుంత సాయన్న ఆచారి బాణాల వీరేంద్ర ఆచారి లు పాల్గొన్నారు.

## రైతులు పెట్టుబడులు తగ్గించుకోవాలి : ఏఓ రవిప్రకాష్



పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయాధికారులు

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** కందిపంటలో పురుగును గమనించడం జరిగిందని పచ్చ పురుగు కానీ, లద్దె పురుగు కానీ తక్కువ మోతాదులో ఉన్నందున రైతులు ఖరీదైన మందులు స్ప్రే చేయకుండా పెట్టుబడి తగ్గించుకోవాలని మండల ఏఓ రవిప్రకాష్ సూచించారు. మండలంలోని ప్యాలకుర్తి గ్రామంలో కందిపంటలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కందిలో ఎక్కడైనా ఎండు తెగులు కనిపిస్తే కాపర్ ఆక్సిక్లోరైడ్ ఎకరానికి 500గ్రాములు డ్రెంచింగ్ చేసుకోవాలని రైతులకు తెలిపారు. మండల ఏఓతో పాటు రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి .. కోటి సంతకాల సేకరణ



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు, మాజీ శాసనమండలి సభ్యులు పార్టీ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి,మాజీ శాసనసభ్యులు గంగుల బీజేంద్రారెడ్డి పిలుపుమేరకు మంగళవారం చాగలమర్రి మండలంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కోటి సంతకాల సేకరణను చేపట్టారు. ఈ సందర్భంగా చాగలమర్రి మండలంలోని పెద్ద భోదనం, పెద్ద వంగలి గ్రామాలలో పార్టీ నాయకులు ఎర్రం పుల్లయ్య, ప్రభుకాంతు, చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేయడం వల్ల పేద విద్యార్థులకు డాక్టర్ చదువులు దూరమైతాయన్నారు. పేద విద్యార్థులకు డాక్టర్ ఇంజనీరింగ్, సి ఏ లాంటి పెద్ద చదువులు చదువుకో నారంటే అంటే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉదారతతోనే పేద విద్యార్థులు చదువుకొని ఎంతోమంది డాక్టర్లు ఇంజనీర్లు అయ్యారు అన్నారు. మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తే పేద విద్యార్థులకు చదువు అందని ప్రతి ఒక్కరు ఉద్యమించి కోటి సంతకాలన్న సేకరించి ప్రైవేటీకరణ ఆపాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎర్రం ప్రసాద్, జబ్బార్, దద్దనాల ఇర్ఫాన్, ముల్లా అబ్దుల్ కలాం, పగడాల లాలు, మహబూబ్ పిరా తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణతో వైద్య విద్య అందని ద్రాక్ష..

### మండల వైకాపా కన్వీనర్ కృష్ణమూర్తి


గ్రామస్తులతో సంతకాలు సేకరించిన వైకాపా నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనే దురాలోచనలతో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దారుణమని ప్యాపిలి మండల వైకాపా కన్వీనర్ కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పోతుదొడ్డి గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్‌సిపిఅధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్థికశాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పిలుపు మేరకు గ్రామంలో కోటి సంతకాల సేకరణలో భాగంగా మండల వైకాపా కన్వీనర్ కృష్ణమూర్తి, గ్రామ మాజీ సర్పంచ్ రంగనాయకులు ఆధ్వర్యంలో గ్రామస్తులతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ వైకాపా నాయకులు ఓబిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించ వద్దు - వైసీపీ నాయకులు


గ్రామంలో కోటి సంతకాలు సేకరిస్తున్న వైసీపీ నాయకులు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి ప్రైవేటీకరణ చేయవద్దని వైఎస్ఆర్‌సీపీ జడ్పీటీసీ జగదీశ్వరరెడ్డి, స్పోక్ పర్సన్ నాగార్జునరెడ్డి, మండల కన్వీనర్ కృష్ణారెడ్డిలు అన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మంగళవారం మండలంలోని తంగడంచె గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుంచి కోటి సంతకాల సేకరణ తంగడంచె వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికార వాంఛతో ఎన్నికల సమయంలో అమలు చేయడానికి సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారని అన్నారు. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వైసీపీ నాయకులు నాగసేనారెడ్డి, రైతు విభాగం నాయకులు వెంకట రమణారెడ్డి, తంగడంచె గ్రామ వైసీపీ నాయకులు దినేష్, తరుణ్‌కుమార్‌రెడ్డి, హర్ష, సురేష్, హరి, సంజీవ, శ్రీనివాసులు, హుసేన్‌బాష, వెంకటేశ్వరరెడ్డి, షాల్‌మియా, అంజి, చిన్నమల్లయ్య, ఓంకార్‌రెడ్డి, తదితరులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమైక్య గ్రూపులతో రైతుల అభివృద్ధి- సింగిల్ విండో ఛైర్మెన్

### - నాబార్డు, ఎఫ్ఐఎఫ్ ఆధ్వర్యంలో రైతులు అవగాహన సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న సింగిల్ విండో ఛైర్మన్ షాబుద్దీన్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** రైతులు సహకార సమైక్య గ్రూపులుగా ఏర్పడి ప్రభుత్వం నుంచి వచ్చే రుణాలను పొందడం ద్వారా అభివృద్ధి చెందవచ్చునని సింగిల్ విండో ఛైర్మన్ షాబుద్దీన్ అన్నారు. మంగళవారం నాబార్డు సౌజన్యంతో ఎఫ్ఐఎఫ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో ఛైర్మన్ షాబుద్దీన్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందిచే ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోని అభివృద్ధి పథంలో నడవాలన్నారు. రైతు సంక్షేమాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీటవేసిందని, బ్యాంకులు, సొసైటీల ద్వారా రుణాలు అందించి రైతులకు ఆర్థిక భరోసాను కల్పిస్తుందన్నారు. రైతు సహకార గ్రూపులను రైతులు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రభుత్వం అందించే రుణాలను సొసైటి, గ్రూపుల ద్వారా పొందవచ్చన్నారు. అలాగే ఈ రుణాలు తీసుకునేందుకు ప్రతి ఒక్కరికి సిబిల్ స్కోర్ ప్రధానమన్నారు. బ్యాంకులు, సొసైటి బ్యాంకులకు ఖాతా దారులే దేవుళ్ళని ఆ దిశగా గుర్తించి ఖాతాదారులైన రైతులకు రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వ సహకారంతో బ్యాంకులు, సొసైటిలు రుణాలు అందిస్తున్నాయన్నారు. నాబార్డు సంస్థ రైతుల, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. వ్యవసాయం, సంబంధిత పరికరాలు, రుణాలను, సేవలను అందిస్తుందన్నారు. రైతులకు ఉత్పారక, ప్రొసెసింగ్ అవసరాల కోసం రాయితీ ధరలకు రుణాలు, ఆర్థిక సాయం అందిస్తు వ్యవసాయంలో మౌలిక సదుపాయాలు, నీటిపారుదల పనుల కోసం నిధులు కేటాయిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతంలో రైతులకు నాబార్డు సంస్థ అండగా ఉంటుందని, నాబార్డు సంస్థ అందించే సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వేణు, విఆర్ఎస్పి ప్రాజెక్టు చైర్మన్ మల్లికార్జున రెడ్డి, టిడిపి నాయకులు రాజారెడ్డి, మండల అధ్యక్షులు రవీంద్రబాబు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కలిముల్లా, సొసైటి సిఇఓ నాగేశ్వరావు, పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్ , కెడిసిసి బ్యాంక్ మేనేజర్ రసూల్, రిసోర్స్‌పర్సన్ శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుండపోత వర్షాలు.. కూలినమిద్దె



**సి.బెలగల్,మేజర్‌న్యూస్ :**సి.బెలగల్ మండలం కంబదహాల్ గ్రామంలో మిద్దె దెంతలు ఇరిగి మిద్దె కూలీ కుటుంబానికి ప్రమాదం తప్పింది.అది,సోమ వారాలలో కురిసిన వర్షాలకు మట్టి మిద్దెలు కులుతున్నాయి.అందులో భాగంగా కంబదహాల్ గ్రామానికి చెందిన బోయ తిమ్మప్ప తనకుటుంబంతో కలసి ఆదివారం నిద్రిస్తున్న సమయంలో మిద్దె మన్ను రాలడం గమనించిన తిమ్మప్ప ఒక్కసారిగా కుటుంబాన్ని పక్కకు తప్పించి కుటుంబాన్ని కాపాడుకున్నాడు.ఈ సమయంలో తిమ్మప్ప అతని భార్య,కుమారుడు ఉన్నారు. ప్రమాదం తప్పడంతో కుటుంబం ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. అ ది, కా ం ం ల ం ముందస్తు చర్యలలో భాగంగా గ్రామాలలో దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేయడం జరిగింది. మిద్దె కూలిన కుటుంబాలను ఆదుకోవాలని కుటుంబ యజనులు కోరుతున్నారు.

# వైసిపి నాయకులు నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలి

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** వైసీపీ నాయకులు నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని ఆళ్లగడ్డ మండల తెదేపా కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన తెదేపా కార్యాలయంలో విలేకరుల తో మాట్లాడుతూముఖ్యమంత్రితో ఫోటోల కోసంఫోజులు ఇచ్చే అవసరం మా ఎమ్మెల్యే గారికి లేదని, రైతులకు నష్టపరిహారం అం దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసిమాట్లాడడంజరిగిందన్నారు.మీ వైసీపీ నాయకుల్లాగా జగన్‌తో ఫోటో దిగడం కోసం వేసి చూసేంత అవసరం మాకు లేద న్నారు. వైసీపీలో చేరకముందు మీరు మొన్నటిదాకా వారిని విమర్శించింది నిజం కాదా అన్నారు. వారు నీవు మా స్థాయి కాదని నీకు మాట్లాడితే అర్హత లేదని


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

అనిందినిజం కాదా అన్నారు. వైసీపీలో చేరాక వీరంతా నీకు బంధువులు ,మిత్రులు అయింది నిజం కదా అని ప్రశ్నించారు. ఎవరు ఎ లా మారుతున్నారో నీవు అర్థం చేసుకోవాలన్నారు.రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుం దని రాష్ట్రమంతటా ఇంకా వర్షాలు పడుతున్నాడంతో తగ్గిన వెంటనే కొనుగోలు కేంద్రాలు పెట్టి రైతులకు న్యాయం జరిగేలా గా చేస్తారని మా నేత ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఎమ్మెల్యే అఖిలప్రియకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఇసుక గురించి మాట్లాడితే గత ప్రభుత్వంలో 12000నుండి 15000 పెట్టినా కూడా ఇసుక దొరికేది కాదని మా ప్రభుత్వంలో టన్ను 950 రూపాయలు ట్రాన్స్పోర్ట్ తో కలిపి ఇవ్వడం జరుగుతుందన్నారు. మీరు వైఎస్ జగన్ దృష్టిలో పడాలనిసమావేశాలు పెట్టి మాట్లాడడం వల్ల ప్రయోజనం లేదన్నారు. మా ఎమ్మెల్యేలు విమర్శించే స్థాయి నీది కాదని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో తెదేప నాయకులు మెట్ల భాస్కర్, మిట్టపల్లి సతీష్ లు పాల్గొన్నారు.

# సాయిచరన్‌తేజ్‌ను అభినందించిన బి.సి రాజారెడ్డి


సాయిచరన్‌తేజ్‌ను అభినందిస్తున్న బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** జన్‌ఫోర్స్ అండ్ ఆర్ట్ అకాడమికి చెందిన కె. సాయిచరన్ తేజ కారటేలో గోల్డ్ మెడల్ సాధించడంతో బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డిప్రత్యేకంగా అభినందించారు. సాయిచర న్ తేజ కర్నాటక ఫోర్స్ అథారిటీ ఆఫ్ కర్నాటక వైస్ ఛైర్మెన్ మరియు ఆలిండియా షిటో - రివ్యూ కరాటే యూనియన్ ప్రెసిడెంట్ కయోషి సి.ఎస్ అరుల్ మాచయ్య ఆధ్వర్యంలో నవంబర్ 1 మరియు 2 తేదీలలో మైసూర్‌లో ఛాముండి విహార్ స్టేడియం నందు నిర్వహించిన నేషనల్ కరాటే చాంపియన్‌షిప్‌లో పాల్గొని కటా కేటగిరి అండర్ 16 - 17 నందు గోల్డ్ మెడల్ సాధించారు. ఈ అద్భుత విజయానికి గుర్తుగా బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి సాయిచరన్‌తేజ్‌ను అభినందించారు. కరాటే నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కరాటేతో విద్యార్థులతో శారీరక ధృఢత్వం, మానసిక ఉల్లాసం కలుతుందన్నారు. బాలికల ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో అవసరమన్నారు. అలాగే జెన్‌స్పోర్ట్స్ మరియు ఆర్ట్ అకాడమి కోచ్ సూర్యవంశి నంద్యాల జిల్లా కరాటే డో అసోషియేసన్ అద్యక్షులు క ళ్యాన్‌బాబును అభినందించారు.

# కార్తీక దీపోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

**:- కమీషనర్ పి విశ్వనాథ్**

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగరంలోని కెసి కెనాల్ వినాయక ఘాట్ వద్ద బుధవారం జరుగనున్న కార్తీక దీపోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కార్తీక దీపోత్సవం సందర్భంగా వేలాదిమంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రజా సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమీషనర్ సూచించారు. ఘాట్ ప్రాంగణంలో తగిన లైటింగ్, వేదిక, సౌండ్ సిస్టం, తాగునీరు, పారిశుద్ధ్యం, గత ఈతగాళ్లు వంటి భద్రతా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ విషయాల్లో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, సుందరమైన వాతావరణంలో కార్తీక దీపోత్సవం నిర్వహించేందుకు ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని కమీషనర్ పేర్కొన్నారు. అంతకుముందు కమీషనర్ క్యాంపు కార్యాలయంలో కార్తీక దీపం ఏర్పాట్లపై సమీక్ష


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమీషనర్ పి విశ్వనాథ్

నిర్వహించారు. అలాగే దేవనగర్ వైపు వెళ్లే సిసి రహదారి పనులను పరిశీలించిన కమీషనర్, రోడ్డుకు ఇరువైపులా గ్రీనరీ నాటాలని, ఆక్రమణలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డా. నాగశివ ప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈ గిరిరాజ్, ఏఈ భాను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీపై ఎమ్మెల్యే కోట్ల సమీక్ష సమావేశం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్ః** పట్టణంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం నందు సచివాలయ సిబ్బందితో ప్రజా పంపిణీపై ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ సచివాలయాలు ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రధాన ద్వారం అని, ప్రతి సిబ్బంది తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. ప్రజలు ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు తీసుకువస్తే వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల సమస్యల పట్ల సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం, ఆలస్యం, అలసత్వం చేస్తే సహించేదిలేదన్నారు. అదేవిధంగా ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, ప్రభుత్వ పథకాల అమలు చేసే విధానంలో ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ సమావేవంలో సచివాలయ సిబ్బంది, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై నిరంతరం దృష్టి సారిస్తా..

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**


జాతీయ రహదారి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్ః** డోన్ పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై తాను నిరంతరం దృష్టి సారిస్తానని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని బేతంచెర్ల రోడ్డు నుండి మాలిక్‌బాబా గుడి వైపు, పాతపేట ప్రాంతాలకు వెళ్లే రహదారి మార్గాలను ఎమ్మెల్యే కోట్ల పరిశీలించారు. అనంతరం రహదారి పనుల పురోగతి గురించి వివరాలతో పాటు రోడ్ల నిర్మాణ నాణ్యత, డ్రైనేజి సౌకర్యాలు, పక్కదారుల సమీకరణ వంటి అంశాలపై సంబందిత అధికారులతో చర్చించారు. పట్టణ ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి అభివృద్ధి పనిని ఇచ్చిన గడువులోపు పూర్తి చేయడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి శ్రీనివాసులు, సిఐ ఇంతియాజ్‌భాష, ఎస్సై నరేంద్ర, మున్సిపల్ కమీషనర్ ప్రసాద్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికె హరికిషన్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈక్రాప్ బుకింగ్‌ను తనిఖీ చేసిన జెసి

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పాలకుర్తి గ్రామంలో ఈక్రాప్ బుకింగ్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మంగళవారం తనిఖీ చేశారు. ఇదివరకే చేసినటువంటి బుకింగ్ రికార్డులను సూపర్ చెక్ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతు పొలంలో వేసిన పంటలను క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. రైతుల ద్వారా వారు వేసిన పంట కరెక్టా కాదా బుకింగ్ కరెక్టా కాదా అన్న విషయాలు తెలుసుకున్నారు. ఎంఎస్‌సి ప్రభుత్వం మద్దతు ధర ఆధారంగా పంటలు సాగు చేసుకుంటే రైతులకు నష్టాలు ఉండవని రైతులకు అవగాహన కల్పించారు. క్రాప్ బుకింగ్ ద్వారా ఏఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగు అయ్యిందో తెలుసుకుని వాటికి ప్రభుత్వం మద్దతు ధరతో పాటు ప్రకృతి వైపరీత్యాలు కలిగినప్పుడు నష్ట పరిహారం అందుతుందన్నారు. జెసి వెంట కర్నూలు ఆర్డీఓ కిడారి సందీప్ కుమార్, ఇంచార్జ్ తహశీల్దార్ వెంకటేష్ నాయక్, కోడుమూరు మండల ఏఓ రవిప్రకాష్ గౌడ్, రైతు సేవాకేంద్రం సిబ్బంది, విఆర్ఓలు పాల్గొన్నారు.


ఈ క్రాప్ బుకింగ్ పరిశీలిస్తున్న జెసి నూరుల్ కమర్

# ప్రజావ్యతిరేక విధానాలను ప్రభుత్వం విరమించుకోవాలి

**ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి**

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, అందులో భాగంగానే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను చేయడం తక్షణమే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ప్రజల మద్దతుతో వైయస్‌ఆర్‌సిపి ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రజలకు అండగా ఉద్యమాలు చేస్తామని ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్ర మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలనుసారం మంగళవారం మండల పరిధిలోని ఇందిరాంపల్లె, చనుగొండ్ల గ్రామాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలలోని రచ్చబండల దగ్గర ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసన తెలుపుతూ సంతకాలు చేయడం సంతోషకరమని ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బద్దల రాజ్‌కుమార్, వైస్ ఎంపిపి ఎర్రిస్వామి, ఫోర్‌మెన్ కమిటీ మెంబర్ మల్యాల భాస్కర్‌రెడ్డి, దొరపల్లి చిరంజీవి, ఇందిరాంపల్లె, చనుగొండ్ల గ్రామాల ప్రజలు, వైకాపా నాయకులు కేశవరం మద్దిలేటి, కృష్ణయ్య, దేవేంద్ర, హరినాథ్, దాదాబాష, లక్ష్మన్నస్వామి, అల్లిపీరా, లక్ష్మినారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.


సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** పత్తికొండ నియోజకవర్గంలోని పత్తికొండ, మద్దికెర, తుగ్గలి, కృష్ణగిరి, వెల్దుర్తి మండలాలకు చెందిన బాధితులకు ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మంగళవారం పత్తికొండలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 38మంది లబ్దిదారులకు రూ. 29లక్షల 30వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదవాళ్లు అనారోగ్యానికి గురైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నాయన్నారు. టీడీపీ ప్రభుత్వం ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కె.ఈశ్యామ్‌కుమార్‌కుకృతజ్ఞతలు తెలియజేశారు.


సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# కార్తీక మహోత్సవాలకు బి.సి రాజారెడ్డికి ఆహ్వానం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని పసుపల గ్రామ సమీపంలో వెలిసిన గుండం మల్లికార్జునస్వామి దేవస్థానంలో జరిగే కార్తీక మహోత్సవాలకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు గ్రామస్థులు మంగళవారంనాడు బి.సి రాజారెడ్డి చేతులమీదుగా ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ నెల 17వ తేదీన కార్తీక కడ సోమవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రముఖ వైద్యులచే ఉచిత మెగా వైద్య శిబిరం రాష్ట్ర, అంతరాష్ట్ర 6పండ్ల విభాగంలో వృషభాల బలప్రదర్శన పోటీల్లో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్తీకమాస ఉత్సవంలో పాల్గొని గుండం మల్లికార్జునస్వామి వార్లను దర్శించుకోవాలని వారు బి.సి రాజారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ సిద్ధేశ్వరప్ప, టీడీపీ నాయకులు భూషన్న, షేక్షావలి, బాలనాయుడు, మధుసూదన్‌నాయుడు, ఓబులేసు, తిరుపతి నాయక్, జయనాయక్, అశోక్‌నాయక్ తదితరులుపా ల్గొన్నారు.

# పేద ప్రజల కోసమే ప్రవేటు వైద్య కళాశాలల నిర్మాణం



కోటి సంతకాల కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**సంజామలమేజర్,న్యూస్ః** రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకే నాటి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలను నిర్మించడానికి ప్రయత్నాలు చేశారని బనగానపల్లె మాజీ శాసన సభ్యుడు కాటసాని రామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారంనాడు నట్లకొత్తూరు గ్రామంలోని రచ్చబండ వద్ద వైద్య కళాశాలలను ప్రవేటు భాగస్వామ్యంలో నిర్మించడానికి వ్యతిరేకంగా పార్టీ మొదలు పెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రవేటు కళాశాలల నిర్మాణం వల్ల కళాశాలలకు అనుబంధంగా వైద్యశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని దీని వల్ల పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి వీలవుతుందని భావించి ఈ కార్యక్రమాన్ని జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. అంతేకాకుండా వైద్యశాఖకు సంబంధించి జగన్ చేసిన ఎన్నో ప్రజా ఉపయోగమైన కార్యక్రమాలను గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైసీపీనాయకులు ఉప్పులూరు ప్రసాద రెడ్డి, యు. వెంకట సుబ్బారెడ్డి, జి. బాలకృష్ణ, సైదు, భాస్కర్ రెడ్డి, వై. పుల్లారెడ్డి, బాలిరెడ్డి, సునితా రెడ్డి, ఎ. మల్లికార్జునరెడ్డి, కె. రవి, వుసెన్‌సా తదితరులు పాల్గొనానరు.

# ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



ఎన్నికలు నిర్వహిస్తున్న విద్యార్థులు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల మండలంలోని ఎపీ మోడల్ స్కూల్ నందు సోషల్ స్టడీస్ అధ్యాపక బృందం యస్ రాముడు, దాదా పీర్, మధుసూదన్‌రావు, రంగడు ఆధ్వర్యంలో 2025 - 2026 మోక్ కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ఓటింగ్ విధానాన్ని అవగాహన కల్పించుట కొరకై మోక్ అసెంబ్లీ నిర్వహించినట్లు ఇంచార్జి ప్రిన్సిపల్ శివశంకర్ తెలిపారు. విద్యార్థులనే పోలింగ్ ఏజెంట్లుగాను, పోలింగ్ అధికారులుగాను పోలీసులుగాను నియమించి ఎలక్షన్ జరిగే విధివిధానాలను తెలిపారు. చీఫ్ ఎలక్షన్ కమీషనర్‌గా తెలుగు అధ్యాపకులు కె. గుర్రప్ప వ్యవహరించారు. ఓటింగ్ విధానానిన గురించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గోవిందు, ఫిరోజ్, పరమేష్, మల్లికార్జున, అశోక్ కుమార్, శేషన్న, రాధారాణి, అరుణ, ప్రియాంక, శిరీష, సాజిదా, ప్రమీల తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మద్దత్తు ధరపై పత్తి కొనుగోలు

పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయకుమార్



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరపై పత్తి కొనుగోలు ఉంటాయని పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయకుమార్ అన్నారు. మంగళవారం వెల్దుర్తిలోని రైతుసేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ మోహన్‌విజయకుమార్ మాట్లాడుతూ మండలంలోని పత్తి రైతులు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి మద్దతు ధర రూ. 8110ల కొరకు నమోదు చేసుకోవాలన్నారు. రైతులు పత్తికి మద్దతు ధర పొందాలంటే మొదటగా సిఎం యాప్ నందు పత్తిపంటను నమోదు చేసుకొని తరువాత ఆపై కిసాన్ యాప్ నందు తేది స్లాట్‌ను బుక్ చేసుకోవాలన్నారు. రైతులు పత్తిని 8శాతం నుండి 12శాతం ఉండేలా చూసుకొని బాగా ఆరిన, పొడిగా ఉన్న పత్తిని మీకు కేటాయించిన తేదిలలో జర్నింగ్ మిల్లుకు తీసుకువెళ్ళబూలన్నారు. ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎం పథకం కింద రైతులకు రాయితీపై పురుగు మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి ఆర్.అక్బర్‌భాషా, రైతుసేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అనారోగ్యాలతో సతమతమవుతున్న కుటుంబానికి అండగా కాపు జేఏసీ



సాయికుమార్ కుటుంబానికి మందులు, సరుకులు అందచేస్తున్న ట్రస్ట్, కాపు జేఏసి నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** తీవ్ర అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న కుటుంబానికి కాపు జేఏసి అండగా నిలిచింది. అనంతపురం నగరానికి చెందిన సాయికుమార్‌కు బ్రెయిన్ స్ట్రోక్‌తో పక్షవాతం వచ్చింది. అతని కుమారుడు వీరేంద్రకు పుట్టుకతోనే ఫిట్స్ వ్యాధి ఉంది. ఈ దశలో సాయికుమార్ భార్యకు క్యాన్సర్ వ్యాధి సోకింది. కటిక పేదరికంతో ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఈ కుటుంబానికి వైద్యం చేయించుకోవడమే పెనుభారంగా మారింది. వైద్యం కోసం కర్నూలు సర్వజన వైద్యశాలలో చేరిన వీరి గురించి తెలుసుకున్న కాపు జేఏసి నాయకులు ఈ కుటుంబానికి అండగా నిలిచారు. హైదరాబాద్‌లో ఉన్న మేడిది సుబ్బయ్య ట్రస్ట్ వారికి ఈ కుటుంబం యొక్క ఆర్థిక స్థితిగతులను వారి అనారోగ్య సమస్యలను వివరించారు. వెంటనే స్పందించిన మేడిద సుబ్బయ్య ట్రస్ట్ వ్యవస్థాపకులు వెంకటేశ్వరరావు ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. హామీ ఇవ్వడమే కాకుండా వెంటనే ట్రస్టు తరపున ఆ కుటుంబంలో ఉన్న ముగ్గురికి మూడు నెలలకు సరిపడా అవసరమైన మందులతో పాటు మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. భవిష్యత్తులో కుటుంబానికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ఇస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాపు జేఏసి నాయకుడు మురళీ మోహన్ మాట్లాడుతూ సాయికుమార్ కుటుంబం పడుతున్న ఇబ్బందులు, వారి ఆరోగ్య సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వెంటనే స్పందించి మేడిద సుబ్బయ్య ట్రస్ట్ వారికి తెలియజేశామన్నారు. అడిగిన వెంటనే సహాయాన్ని అందించిన ట్రస్ట్ వారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపు జేఏసి నాయకులు మధు, చంద్రమౌళి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటాం - ఎమ్మెల్యే




మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని తమ కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కుసుమలత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అన్ని శాఖల వారీగా మాట్లాడించారు. గువ్వల కుంట్ల గ్రామంలో పారిశుధ్యం నెలకొని ఉందని, అధికారులు పట్టించుకోవడం లేదని ఎంపీటీసీ శ్రవంతి తెలిపారు. జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ శివపురం వద్ద వంతెన నిర్మాణం చేపట్టాలని, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. మండలంలోని పలు గ్రామాలలో రహదారులపై నీరు నిల్వ ఉండి గుంతలమయమైనట్లు తెలిపారు. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించాలని అన్నారు. కొత్త పింఛన్ల మంజూరు లేకపోవడంతో వృద్ధులు, వికలాంగులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఎవరైనా అభివృద్ధికి ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని నందికుంట, బావాపురం, లింగాపురం గ్రామాల్లోని రహదారులపై నీరు నిల్వ ఉన్న ఎందుకు పట్టించుకోవడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యలను వారంలోగా పరిష్కరించాలని, లేనిచో సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. తమ ప్రభుత్వం ప్రతి పంచాయతీకి 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేసిందని అన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. కొలను భారతి క్షేత్రాన్ని శ్రీశైల పుణ్య క్షేత్రానికి అనుసంధానం చేసి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కృష్ణానదిలో మత్స్య శాఖ అధికారులు చేపపిల్లలను ఎందుకు వదలడం లేదని ప్రశ్నించారు. ఇలాంటివి పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల స్థాయి అధికారులు ఇటీవల నష్టపోయిన పంటలను గుర్తించి పూర్తి వివరాలను జిల్లా కలెక్టర్‌కు అందజేయాలని సూచించారు. నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఉమారాణి, యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారి అమీరున్నీసా, ఏపీఎం పుల్లయ్య, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్‌అండ్‌బీ, ఫారెస్ట్, మెగా పవర్ గ్రీడ్ అధికారులతో సమీక్షసమావేశం



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్ః** పట్టణంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఆర్‌అండ్‌బీ, ఫారెస్ట్, మెగా పవర్ గ్రిడ్ శాఖల అధికారులతో మంగళవారం డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ గోరుకల్ రిజర్వాయర్ నుండి డోన్ నియోజకవర్గంలో నీటి సరఫరా, పైప్‌లైన్, రాకపోకలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే జాతీయ రహదారి 340బి పనులు ఎటువంటి అడ్డంకులు లేకుండా సజావుగా కొనసాగేలా సంబందిత శాఖలు పరస్పర సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పూర్తి చేసే దిశగా కృషి చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం కేటాయించిన ప్రతి రూపాయి ప్రజల అభున్నతికి వినియోగించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చెకుముకి మండల స్థాయి విజేతలకు అభినందనలు..ఎండిపిఓ



విజేతలకు ప్రశంసపత్రాలు, మెమొంటోలు అందించిన అధికారులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** ప్రతి విద్యార్థి శాస్త్రీయ అవగాహనను పెంపొందించుకోవాలని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన చెకుముకి సైన్స్ పరీక్ష నందు పాల్గొన్న విద్యార్థులతో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపిడిఓ శ్రీనివాసరావు, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రాహుల్, మండల విద్యాధికారి వెంకటేష్‌నాయక్, బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పద్మాబాయిలు అన్నారు. మంగళవారం స్థానిక పాఠశాల యందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మూఢనమ్మకా లు ఇప్పటికీ కొన్ని అక్కడక్కడ మనం చూస్తున్నామని, కాని విద్యార్థులైన మీరు వాటిని రూపుమాపాలని, అన్ని రోగాలకు ప్రభు త్వ ఆసుపత్రికిలో వైద్య పరీక్షలు, చికిత్సలు చేయించుకోవాలని, కుక్క, పాము కాటుకు నాటువైద్యం వద్దని, కరోనా లాంటి మహ మ్మారిని సైతం వ్యాక్సిన్ ద్వారానే అరికట్టామని, కేవలం సైన్స్ వల్లనే ఇది సాధ్యమైందన్నారు. కావున మూఢనమ్మకాలు, మూఢాచారాలు నమ్మవద్దని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మండల స్థాయిలో సైన్స్ పరీక్షను నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షులు సర్వజ్ఞమూర్తి, అబ్దుల్‌లతీఫ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షల నందు మండలంలోని ఉన్నత పాఠశాలల నుండి 15 బృందాలు పాల్గొన్నాయన్నారు. ఈ పోటీల యందు రాచర్ల, సిమెంట్ ఫ్యాక్టరీ పాఠశాల, ప్యాపిలి బాలికల ఉన్నత పాఠశాల, సరస్వతి శిశుమందిరం, ఏనుగుమర్రి ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచి జిల్లా స్థాయిలో జరిగే పరీక్షలకు ఎంపికైయ్యారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మండల స్థాయి అధికారుల చేతుల మీదుగా మెమొంటోలు, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు రమేష్‌నాయుడు, యుటిఎఫ్ నాయకులు మద్దిలేటి, అమీర్, మదన్, రమేష్, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

బుధవారం| 05 నవంబరు 2025

# కుమ్మరుల సమస్యలు పరిష్కరించండి

**రాష్ట్ర శాలివాహన కుమ్మరి అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్**

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** విజయవాడ గొల్లపూడి బీసి భవన్‌లో బీసి శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ శాలివాహన కుమ్మరి సంక్షేమ, అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, డైరెక్టర్ల సమావేశంలో రాష్ట్ర శాలివాహన కుమ్మరి అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ కుమ్మరి సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న


మంత్రి సవితమ్మకు వినతిపత్రం ఇస్తున్న కుమ్మరి సుధాకర్

జిల్లాలలోని కుమ్మరి వృత్తిదారుల సమస్యలను, త్వరలో ప్రవేశపెడుతున్న ఆదరణ 3.0 పథకానికి సంబంధించి వృత్తిదారులకు కావలసిన పరికరాల గురించి జిల్లాల నుంచి వచ్చిన డైరెక్టర్ల సలహాలు, సూచనలను మంత్రి సవితమ్మ తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవితమ్మకు కుమ్మరుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర శాలివాహన కుమ్మరి అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ కుమ్మరి సుధాకర్ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపి శాలివాహన కార్పోరేషన్ చైర్మన్ సత్యనారాయణ, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ గాయత్రిని అభినందించిన ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి గురుకుల పాఠశాల విద్యార్థినీ గాయత్రి ఎంపిక కావడం పట్ల పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ గాయత్రీని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మంగళవారం ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్ పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన చట్టసభలు ఎలా నడుస్తాయో, భావితరాలకు తెలియాలంటే మాక్ అసెంబ్లీలు వంటివి ఎంతో అవసరమన్నారు. సభా పద్ధతులు ఎలా నడుస్తాయో ప్రత్యక్షంగా చూపిస్తూ, చిన్నప్పటి నుండే ప్రజాస్వామ్య విలువలను విద్యార్థులకు నేర్పించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని


విద్యార్థినీ గాయత్రిని అభినందిస్తున్న ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్

ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేటి విద్యార్థులే రేపటి తరానికి రాజకీయనేతలుగా మారుతారన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మిప్రసూన, డాక్టర్ ఆర్.అరుణ, స్వర్ణకుమారిలు పాల్గొన్నారు.

# రబీ నీటి విడుదలపై సందిగ్ధతను తొలగించండి

**– మండల సమావేశంలో ప్రజాప్రతినిధుల సూచన**

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఆయకట్టు కింద గల రైతులకు ఈ ఏడాది రబీ సీజన్‌కు నీటి విడుదల చేస్తారా లేదా అనే విషయం తెలుగుగంగ అధికారులు తెలపాలని వెలుగోడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జయపాల్ ప్రశ్నించారు. అయితే తెలుగుగంగ అధికారులు సమావేశంలో అందుబాటులో లేరు. వెలుగోడు మండల సర్వ సభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ నాగం రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎంపీటీసీ నర్సుద్దీన్, వెలుగోడు, వేల్పనూరు సర్పంచ్‌లు పలు సమస్యలను ప్రస్తావించారు. జగనన్న కాలనీలో గిరిజనులకు ఇంత వరకు ఇళ్ల నిర్మించలేదని ప్రశ్నించగా హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు 45 ఇళ్ళకు ప్రతిపాదనలు పంపామని, ప్రాజెక్టు డైరెక్టర్ ద్వారా మంజూరు అయిన


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

వెంటనే ప్రారంభిస్తామని అన్నారు. గత ప్రభుత్వం మంజూరైన అంగన్‌వాడీ భవనాలు ఎన్ని పూర్తి అయ్యాయి. ఎన్ని అసంపూర్తిగా ఉన్నాయో తెలపాలని అనగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ సమాధానం చెప్పలేక పోయారు. వేల్పనూరులో వృద్ధులతో వేలిముద్రలు వేయించుకొని రేషన్ పంపిణీ చేయడం లేదని, రీ సర్వేలో భూముల కొలతలు తేడాలు వచ్చాయని సర్పంచ్ సమావేశం దృష్టికి తెచ్చారు. తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఫిర్యాదు ఇస్తే చర్యలు తీసుకుంటామని, స్మార్ట్ కార్డులు అందరూతీసుకోవాలని,రీసర్వేలో జాయింట్ ఎల్‌పీ పడిన రైతుల భూముల వివరాలు ఇస్తే సింగిల్ ఎల్‌పీగా ఇస్తామని అన్నారు. వెలుగోడులో రాళ్ళ వాగు ఆక్రమణలతో భారీ వర్షాలకు కాలనీలు జలమయమవుతున్నాయని, ఆక్రమణలను తొలగించాలని ఎంపీపీ అన్నారు. పొదుపు సభ్యులు రుణాలు చెల్లించడంలో ఆలస్యమైతే రూ.500 జరిమానా విధించడమేమిటని వెలుగు అధికారులను ప్రశ్నించారు. ఆర్టీసీ బస్టాండ్‌లో మూత్ర శాలలు పని చేయడం లేదని, బస్టాండ్ గుంతలమయంగా తయారైందని వెంటనే పరిష్కరించాలని అన్నారు. వెలుగోడు పీహెచ్‌సీలో ఎక్స్‌రే యూనిట్ ప్రారంభించాలని, కాన్పులు ఇక్కడే చేయాలని, చిన్న పిల్లల వార్డు ఉపయోగంలేకి తేవాలని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో చాలా శాఖల అధికారులు గైర్హాజరయ్యారు.

# నంద్యాలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు–ఎన్ఎండీ ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తయారైందని, త్వరలో దానిని అమలు చేస్తామని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ అన్నారు. మంగళవారం నూనెపల్లె మున్సిపల్ హైస్కూల్ నందు నంద్యాల డివిజన్ స్థాయి బాలుర ఆటల పోటీల ఎంపిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫిరోజ్ మాట్లాడుతూ స్వతాహగా తాను క్రీడాకారుడినని, ఆటల పోటీలకు తనవంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. అలాగే పాఠశాలలో డ్రైనేజీ వ్యవస్తను తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డివిజన్‌లోని 13 మండలాల నుంచి 700 మంది బాలురు పాల్గొన్నట్లు డివిజన్ కార్యదర్శి శివకుమార్ తెలిపారు. అండర్ – 14, –17 బాలికల వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్‌లో ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చలపతి,



ఎస్‌డీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆశా జ్యోతి, టీడీపీ వార్డు ఇన్‌చార్జి శ్రీకాంత్ నాయుడు, రవి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్వేతాబాయి, శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

# 3వ జిల్లా మహసభలను జయప్రదం చేయండి..సిఐటియు

**డోన్, మేజర్‌న్యూస్‌:** ఈనెల 17, 18వ తేదిల్లో డోన్ నియోజకవర్గంలోని బేతంచెర్ల పట్టణంలో నిర్వహించబోయే 3వ సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం, ఏపి అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.శోభారాణి, పట్టణ అధ్యక్షులు నక్కిశ్రీకాంత్, మండల కన్వీనర్ ఎవి.భాస్కర్‌రెడ్డిలు అంగన్‌వాడిలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అనుమతి కోరుతూ మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నందు జరిగిన ప్రాజెక్ట్ సమావేశం సందర్భంగా సిడిపిఓ శంషాద్‌బేగంకు వినతిపత్రం సమర్పించారు. అంగన్‌వాడి యూనియన్ నాయకురాలు సుమలత, నాగలక్ష్మి, రహమద్‌బి,మహాలక్ష్మి,మేరీ, రామేశ్వరి,వరలక్ష్మి, జ్యోతి, ఆదిలక్ష్మి, రమాదేవి, రాధాదేవి, అంజనమ్మ, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలనే ఆదేశాల మేరకు జిల్లాలో పది పత్తి కొనుగులు కేంద్రాలు ఏర్పాటు చేశామని అందుకు రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలి మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ సూచించారు. మంగళవారం మండలంలో పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి కంది,పత్తి పంటలను పరిశీలించారు. కంది రైతులు అప్రమత్తంగా వుండి పూత,పిందె దశను కాపాడుకోవాలని అందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందులో భాగంగా పత్తి రైతులు పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి 8శాతం తేమ వున్న పత్తి రూ.8010/–నుండిరూ.8100/– వరకు మద్దతు ధర లభిస్తుందని, పత్తి కొనుగోలును నవంబరు చివర వరకు 60శాతం డిసెంబరు మొదటి వారం వరకు కొనుగోలు చేస్తారని, ఏదేని సమాచారం కోసం గ్రామ విఏఏ అధికారిని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్,ఏఇఓ శిరీష,విఏఏ ఆసిఫ్,అనితా,శాలిని, ఏంపీఈఓ వెంకటేశ్వర్లు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# కష్టపడే వారు ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

**– రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే కార్యక్రమంలో కలెక్టర్**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** కష్టపడే మనస్తత్వం ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకోవడం సులభమని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం నంద్యాల పట్టణంలోని రైతునగర్ సమీపంలోని ఫంక్షన్ హాలులో జరిగిన ఇంటర్‌రైజ్ ఇన్‌స్పైర్ అవార్డ్స్–రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో


విద్యార్థులకు చెక్కులను అందజేస్తున్న కలెక్టర్ రాజకుమారి

నిర్వహించిన విద్యార్థుల అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ప్రసంగించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి స్పష్టమైన దిశను ఏర్పరుచుకోవాలని తల్లిదండ్రులు, గురువులు మెచ్చుకొనేలా క్రమశిక్షణతో కృషితో ముందుకు సాగాలని సూచించారు. పదవ తరగతి, ఇంటర్ తరువాత దేశవ్యాప్తంగా జరుగుతున్న ఐఐటి నీట్ వంటి పోటీ పరీక్షల్లో అత్యధిక స్థాయి పోటీ నెలకొంటుందని వాటిలో విజయాలు సాధించాలంటే విశ్లేషనాత్మకంగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు డైరెక్టర్ మదన్‌మోహన్ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఇంటర్‌రైజ్ ఇన్‌స్పైర్ అవార్డ్‌ను నిర్వహించడం గర్వకారణమన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారి ప్రతిబను వెలుగులోకి తీసుకుని రావడం మా లక్ష్యం అన్నారు. డీఈఓ జనార్ధన్‌రెడ్డి, టోల్‌ప్లాజా మేనేజర్ సుబ్రమణ్యం, ఎక్స్‌ప్రెస్ వే బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గత విద్యాసంవత్సరంలో పది పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన 42మంది విద్యార్థులు మెమోంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. 20ప్రభుత్వ పాఠశాలల హెడ్‌మాస్టర్లకు కూడా మెమోంటోలు ప్రధానం చేశారు.

# జనాభా గణన..డిజిటల్ డేటా సేకరణపై శిక్షణ

**– జాయింట్ కలెక్టర్ కార్తీక్**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సెన్సస్ ప్రీటెస్ట్ శిక్షణా కార్యక్రమం నవంబర్ 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5.30నిమిషాల వరకు కొనసాగుతుందని జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. మంగళవారం రామకృష్ణ పీజీ కళాశాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన నాలుగు ప్రాంతాలలో భాగంగా మహానంది మండలం జనాభా గణన కార్యక్రమానికి ఎంపికైందని ఈ ప్రీటెస్ట్‌లో భాగంగా ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్ల కోసం శిక్షణ కార్యక్రమంలో జేసీ పాల్గొన్నారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనేవారికి జనాభా గణన ప్రక్రియ, డిజిటల్ డేటా సేకరణ విధానం, ప్రజలతో సమన్వయం, ఫీల్డ్‌లో అనుసరించాల్సిన మార్గదర్శకాలు వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించబడుతుందన్నారు. ఈసారి జరిగే జనాభా గణనలో కొత్తగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ సౌకర్యం ప్రవేశపెట్టబడిందని దీని ద్వారా ప్రజలు స్వయంగా తమ వివరాలను నవంబర్ 1నుంచి నవంబర్ 7వరకు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకొనే అవకాశం కల్పించబడిందన్నారు.డిజిటల్ విధానంలో మొబైల్ అప్లికేషన్‌ల సాయంతో నిర్వహించబడుతోందన్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా బందోబస్తు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కార్తీక పౌర్ణమిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని ఆలయాలలో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ తెలిపారు. ఎస్పీ సూచనలతో ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని శివాలయాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే ప్రదేశాల్లో హెచ్చరికలు,


కొత్తూరులో బందోబస్తును పరిశీలిస్తున్న ఏఎస్పీ మందాజావలి

సూచనలు భక్తులకు తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. శ్రీశైలంలో జరిగే కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం కార్యక్రమంలో భక్తుల కు అసౌకర్యం కలగకుండా పటిష్ట బందోబస్తులు ఏర్పాటు చేశారు. అలాగే క్యూలైన్లు, పార్కింగ్ ప్రదేశాలు, ముఖ్యమైన కూడలిల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని తెలిపారు. పుణ్య స్నానాలకు పిల్లలను తీసుకెళ్ళేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళకుండా చూసుకోవాలని అన్నారు. పోలీస్ సూచనలు పాటిస్తూ గమ్యస్థానాలకు క్షేమంగా చేరాలని అన్నారు.

## బంగారమ్మవ్వ దేవాలయానికి ఆది కృష్ణమ్మ రూ.25వేలు విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న ఆది కృష్ణమ్మ

**ఆదోని, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గణేకల్ గ్రామంలో బంగారమ్మ దేవాలయం పునః నిర్మాణం జరుగుతుందని, గ్రామ పెద్దల కోరిక మేరకు బంగారమ్మవ్వకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలు, మాజీ టీడీపీ ఇంచార్జ్ ఆది కృష్ణమ్మ రూ. 25వేలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. మంగళవారం ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆదోని నియోజకవర్గం ప్రజలకు సుఖసంతోషాలతో ఉండాలని పూజలు చేశానన్నారు. ఈ కార్యక్రమంలో గణేకల్ గ్రామ పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కపటి మహాదేవ్, మల్లయ్య, బంగారు బాబు, ఎల్లప్ప, సుంకన్న, సవారి తిమ్మప్ప, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వైకాపా కార్యకర్తలు



నందికుంటలో టీడీపీలోకి చేరిన వైకాపా నాయకులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని నందికుంట గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళవారం నందికుంట గ్రామంలో ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, నంద్యాల టీడీపీ పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో జహరుల్లా ఆద్వర్యంలో వైఎస్ఆర్‌సీపీకి చెందిన ఆరుగురు వార్డు సభ్యులతో పాటు 50 కుటుంబాలకు చెందిన కార్యకర్తలకు టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మొత్తం గ్రామానికి చెందిన 150 మందికిపైగా వైఎస్ఆర్‌సీపీ నాయకులు టీడీపీలోకి చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం వివిధ గ్రామాల్లో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జి నారపురెడ్డి, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వరయాదవ్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుధ్యం లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలి



**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూరాన్‌దొడ్డి,బ్యాతొలి గ్రామాలను మంగళవారం డిప్యూటీ ఎంపిడిఓ పరిశీలించారు. ఇందులో భాగంగా పలు రికార్డులను పరిశీలించి సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో వుండాలని సూచించారు. అనంతరం డిప్యూటీ ఎంపిడిఓ మహేశ్వరి మాట్లాడుతూ గ్రామలలో పారిశుధ్య పనుల నిర్వహణలో నిర్లక్షం వీడాలని డ్రైనేజీ,రోడ్లు,పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అదేవిధంగా ప్రభుత్వ పథకాల అమలు అంశంపై ప్రభుత్వ ఐవిఆర్ఎస్ కాల్స్ పై ప్రజలకు అవగహన కల్పించి ఫోన్లో సమాచారం అందించే విధంగా చూడాలని గ్రామ సచివాలయం అధికారులకు డిప్యూటి ఎంపిడిఓ మహేశ్వరి సూచించారు.

## గిరిజనుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

**– ప్రతి సమస్యకు పరిష్కార మార్గం చూపుతాం – ఐటీడీఏ పీవో వెంకట శివప్రసాద్**



చెంచు లక్ష్మి గూడెంలో గ్రామ సభలో ఐటీడీఏ పీవో

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రతి గిరిజనుడిని ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని, గిరిజనుల ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని ఐటీడీఏ పీవో వెంకట శివప్రసాద్ అన్నారు. మంగళవారం మహానంది చెంచులక్ష్మి గిరిజన గూడెంలో ప్రధానమంత్రి జనజాతి ఆదివాస న్యాయ మహా అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులతో ఆయన గ్రామ సభ నిర్వహించారు. గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గూడెం అధ్యక్షుడు చలంచలం శ్రీను సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. చెంచులక్ష్మి గిరిజన గూడెను ప్రస్తుతం వేసుకున్న గూడెంలోనే నివాస స్థలాలకు పట్టాలు ఇప్పించాలని గిరిజనులు కోరారు. కొందరికి జీవన భృతి కోసం పంట పొలాలు లేవని, ఆర్‌వోఎఫ్ఆర్ కింది భూములు ఇప్పించాలని కోరారు. అడవికి వెళ్ళేందుకు అనుమతులు ఇప్పించాలని కోరారు. అనంతరం ఆయన గిరిజనుల పంట పొలాలను పరిశీలించారు. అధిక వర్షాల వల్ల కొంత పంటను నష్టపోయామని, పరిహారం అందించాలని కోరారు. గిరిజనులు అందించిన ప్రతిసమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చలం చలం శిరీష, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ప్రధానోపాధ్యాయులు సత్యాలు, ఎంఈవో రామసుబ్బయ్య, పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు ఆత్మీయ అభినందన



నూతన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆళ్లగడ్డ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు ఆత్మీయ అభినందన స్వాగత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నూతన డిఎస్సిలో ఎన్నికైనటువంటి 7మంది ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని దానిని చేపట్టిన మీరు విద్యార్థులకు ఎటువంటి సందేహాలు వచ్చినా తీర్చే విధంగా తయారు కావాలని తెలిపారు. సర్దార్ వల్లభ్ పటేల్ లాంటి దేశభక్తి కల్గిన విద్యార్థులను తయారు చేయాలని తెలిపారు. రుద్రవరం మండల ప్రధాన కార్యదర్శి జి . ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఏపీ యుఎస్ ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతూనే విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించే ఉపాధ్యాయ బృందాన్ని తయారుచేయాలని కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు సంజీవరాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకుంటూనే ఉండాలని తెలిపారు. డియస్సీ 2025 లోఎన్నికైననాగార్జున,అరుణకుమార్,శ్రీనివాసులు, జానకిరాముడు, పవన్ కుమార్, అభిషేక్ మరియు మహేష్ తదితరులను సన్మానించడం జరిగింది.

## స్వదేశీ వస్తువులనే వినియోగిద్దాం..



స్వదేశీ వస్తువులను వినియోగిద్దామంటూ కరపత్రాలు అందిస్తున్న బీజేపి నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** మన దేశంలో తయారైన వస్తువులను ప్రోత్సహిద్దామంటూ దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోది ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం పట్టణంలో బీజేపి నియోజకవర్గ ఇంచార్జ్ సందు వెంకటరమణ ఆధ్వర్యంలో బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు గాజుల ఉషాలక్ష్మి అధ్యక్షతన కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహనకల్పించారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ భారత సైన్యం సరిహద్దులను దాటి స్వదేశి పరిజ్ఞానంతో దేశాన్ని కాపాడటమే కాకుండా శత్రువులను కోలుకోలేని దెబ్బ తీసిందన్నారు. ప్రస్తుతం సరిహద్దుల లోపల మనమందరం కలిసి స్వదేశీ మంత్రంతో భారత ఆర్థిక వ్యవస్థను పటిష్టపరచి దేశాన్ని బలమైన ఆర్థికశక్తిగా నిర్మించేందుకు ప్రతి ఒక్కరం ముందుకు నడవాలన్నారు. అనంతరం ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి మండల బీజేపి అధ్యక్షులు దామోదర్‌నాయుడు, కేసి.మద్దిలేటి, మల్లికార్జున, ఓబులరెడ్డి, సీతారాముడు, బీజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులను చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నాం

**ః– అట్టహాసంగా ప్రారంభమైన వార్షిక క్రీడాపోటీలు**

**ః– క్రీడాపోటీలను ప్రారంభించిన విద్యాసంస్థల అధినేత కేశవరెడ్డి**



కబడ్డీ ఆడుతున్న కేశవరెడ్డి విద్యాసంస్థల అధినేత ఎన్ కేశవరెడ్డి,



జ్యోతి వెలిగించి క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న కేశవరెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ ః** తమ విద్యాసంస్థల్లో విద్యార్థులను చదువుతో పాటు అన్ని రంగాల్లో సమానంగా ప్రోత్సహిస్తున్నామని కేశవరెడ్డి విద్యాసంస్థల అధినేత ఎన్ కేశవరెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని వెంకటరమణ కాలనీలోని కేశవరెడ్డి ఉన్నత పాఠశాల మైదానంలో వార్షిక క్రీడా పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ గత 30ఏళ్లుగా తమ విద్యాసంస్థల ఆద్వర్యంలో విద్యార్థులను విద్యతో పాటు కోకర్యులం ఆక్టివిటీస్‌ను సమాంతరంగా అందిస్తూ విద్యార్థుల అభివృద్ధికి పాటు పడుతున్నామన్నారు. తమ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఆల్ రౌండ్ డెవలపర్స్‌గా ఎదిగి ప్రస్తుత సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరుకుని మంచి స్థానంలో ఉన్నారన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చివరగా కేశవరెడ్డి విద్యార్థులతో కలిసి కబాడి ఆడి ఉత్సహ పరిచారు.

## వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** భారత హాకీ శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని నంద్యాల హాకీ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల లయన్స్ క్లబ్ సహకారంతో మంగళవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో "భారత హాకీ చరిత్ర – ధ్యాన్ చంద్ జీవితం" అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల ప్రారంభోత్సవ సందర్భంగా హాకీ ఆంధ్రప్రదేశ్ సంఘం అధ్యక్షులు చాణక్య రాజు,ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ జాతీయ క్రీడ అయిన హాకీ క్రీడపై విద్యార్థులలో, యువతలో ఆసక్తి పెంచి,హాకీ క్రీడకు ప్రాచుర్యం కల్పించడంకోసం హాకీశతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏడవ తేదీ ఎస్పీజీ మైదానంలో జరిగే హాకీ శతాబ్ది ఉత్సవాలలో, నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్,నంద్యాల హాకీ సంఘం ఉపాధ్యక్షులు జెడ్ ఎస్పీదివాకర్, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి పత్తి రంగనాథ్ పాల్గొన్నారు.

**వ్యాస రచన పోటీ విజేతలు :** గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన నాగ శ్వేత,యశస్విని రెడ్డి,కరిష్మా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా,స్పెషల్ జ్యూరీ బహుమతులకు మనస్వి,అర్చన ఎంపికయ్యారు.

**గురువారం ఆరవ తేదీ ఆంగ్ల వక్తృత్వ పోటీలు :** " హాకీ చరిత్ర – ధ్యాన్ చంద్ జీవితం" అంశంపై ఆంగ్లంలో వక్తృత్వ పోటీలు రామకృష్ణ డిగ్రీ కళాశాలలో గురువారం ఆరవ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారు. ఆసక్తి గల హైస్కూల్ విద్యార్థులు పోటీ సమయంలో నేరుగా వచ్చి పాల్గొనవచ్చు.

## సిబ్బందిని వేధిస్తున్న మున్సిపల్ అధికారులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

నంద్యాల పురపాలక సంఘంలో ఏదైనా ఫైల్‌పై కమిషనర్ సంతకం పెట్టినా కార్యాలయంలో పనిచేసే అధికారులు పనిచేయకపోవడంతో జూనియర్ అసిస్టెంట్ జిలాని వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న గిరిజన మహిళా సువర్ణమ్మ అనే ఉద్యోగి ప్రొబేషన్ డిక్లరేషన్ క్లియర్ చేయకుండా రెండేళ్ళ నుంచి తిప్పుకుంటున్నారని గిరిజన అధ్యక్షుడు రాముడు, కార్యదర్శి మోటా రాముడు, శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. మెడికల్ సెలవులకు సంబంధించిన బిల్లులు కూడా పెండింగ్‌లో పెట్టారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలన్నారు. లేదంటే జిలానీపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

# పిఎం జన్మన్ కింద ఇళ్ళ నిర్మాణాలను పూర్తి కావాలి


అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కింద గిరిజన గూడాల్లో జరుగుతున్న ఇళ్ళ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో కలెక్టర్ పిఎం జన్మన్, ధర్తిఅబా జంజాటియా గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కింద జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. సమావేశంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వెంకట శివప్రసాద్, హౌసింగ్ పిడి శ్రీమిర గోపాల్, అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో పిఎం జన్మన్ కింద మొత్తం 556 ఇళ్ళ నిర్మాణాలు చేపట్టగా, ఇప్పటి వరకు 18 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయన్నారు. గ్రౌండింగ్‌లో ఉన్న 281 ఇళ్లు, ఇంకా ప్రారంభించని 257 ఇళ్ళను వెంటనే ప్రారంభించి మార్చి 31వ తేదీ నాటికి అన్ని ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ హౌసింగ్ పీడిని ఆదేశించారు. కపిలేశ్వరం నుంచి జనాలగూడెం వరకు 7.1కి.మీ రహదారి నిర్మాణం నాణ్యతతో డిసెంబర్ నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధర్తి అబా జంజాటియా గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కింద గులాంఅలియా బాద్ తాండా, రాళ్ళ కొత్తూరు గ్రామాలకు 116ఇళ్లు కేటాయించబడ్డాయని వాటి నిర్మాణాన్ని కూడా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ కార్డులకు సంబంధించి జిల్లాలో ఇంకా 1,779 కార్డులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పీఎం ఉజ్వల యోజన కింద ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గిరిజన గూడాల్లోని అందరికి గ్యాస్ కనెక్షన్లు అందించాలన్నారు.

# రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు బస్సులు నడపాలి

ః– ఆర్టీసి డిఎం కార్యాలయం ముందు సిపిఐ ధర్నా


వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

**కర్నూలు జడ్‌పి, మేజర్‌న్యూస్ ః** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి పథకమైన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా రద్దీ పెరిగిందని ఆ రద్దీకి తగ్గట్లుగా అదనపు బస్సు సర్వీసులు నడపాలని సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ ఆద్వర్యంలో ఆర్టీసి బస్టాండ్ దగ్గర ధర్నా నిర్వహించారు. సిపిఐ నాయకులు మహేష్ అధ్యక్షతన జరిగిన ధర్నానుద్దేశించి పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా ప్రయాణికులు పెరిగారన్నారు. రెండు బస్సుల్లో ప్రయాణం చేయాల్సిన ప్రజలు ఒకే బస్సులో ఇబ్బందులు పడుతూ వెళుతున్నారన్నారు. బస్సు సామర్థ్యానికి మించి ప్రయాణికులు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కర్నూలు నుండి ఆదోని, గుంతకల్లు, అనంతపురం, శ్రీశైలం, కడప ప్రయాణికులు ఎక్కువగా బస్సుల ద్వారానే వెళ్తారని చాలామంది ప్రయాణికులు సీట్లు లేక నిలబడే ప్రయాణం చేస్తూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అదనపు బస్సులు వేయకపోతే ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం చేసి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు డబ్బులు చెల్లించడమే కాకుండా సర్వీసులు పెంచి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అనంతరం ఆర్టీసి డిఎంకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర నాయకులు అన్వర్ బాషా, నల్లన్న, గిడ్డమ్మ, కుమార్, రాజు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో వైద్య సేవలు బాగా అందుతున్నాయా..!

-ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను ఆరా తీసిన జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు బాగా అందుతున్నాయా అని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి రోగులను ఆరా తీశారు.మంగళవారం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని పలు వార్డులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా చిన్నపిల్లల వార్డు, ఆప్తమాలజీ (కంటి) ఓపి విభాగం, రేడియాలజీ విభాగం, అత్యవసర విభాగం, గైనిక్ వార్డు, ఫాలోఅప్ ఓపి విభాగాలను పరిశీలించారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యసేవలు, భోజనం, పరిశుభ్రత, సిబ్బంది ప్రవర్తన వంటి అంశాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేడియాలజీ, జనరల్ సర్జరీ వార్డు, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ వార్డు ను పరిశీలిస్తూ అక్కడే ఉన్న పేషెంట్ బంధువులతో కలెక్టర్ మాట్లాడుతూ ఏదైనా అవసరం ఉంటే వైద్యులను పిలిస్తే వెంటనే స్పందిస్తున్నారా, వార్డులో రోజుకి ఎన్ని సార్లు వైద్యులు సందర్శిస్తున్నారు రోగులను బాగానే చూసుకుంటున్నారా.. ఏమైనా పరీక్షలకు, మందులకు బయటికి రాసి పంపిస్తున్నారా, డబ్బులేమైనా అడుగుతున్నారా, సిబ్బంది ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా అని కలెక్టర్ రోగుల బంధువులను ఆరా తీశారు. అత్యవసర విభాగాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ ప్రతి రోజు ఎంతమంది రోగులు అడ్మిట్ అవుతారని, ఏ ఏ జబ్బులతో అడ్మిట్ అవుతున్నారని కలెక్టర్ వైద్యులను ఆరా తీశారు. రోజూ 30 నుండి 40 మంది రోగులు వస్తున్నారని, అందులో రోడ్డు ప్రమాదాలు, కుక్క కాటు, పాము కాటు, జ్వరం, దగ్గు, ఆయాసం వంటి కేసులు అధికంగా ఉన్నాయని వైద్య సిబ్బంది కలెక్టర్ కి వివరించారు. అక్టోబర్ నెలలో మొత్తం 293 ప్రసవాలు జరిగాయని, అందులో 235 సాధారణ ప్రసవాలు, 58



సిజేరియన్‌లు జరిగినట్టు కలెక్టర్ కు వైద్యులు వివరించారు. సిజేరియన్ ప్రసవాల శాతం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యులను ఆదేశించారు. ఆప్తమాలజీ విభాగంలో నెలకు సగటుగా 32 నుండి 40 కంటి ఆపరేషన్లు జరుగుతున్నాయని, వాటిలో ఎక్కువగా శుక్లాల ఆపరేషన్లు జరుగుతున్నట్టు వైద్యులు కలెక్టర్ కి వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అన్ని వార్డులలో ఉన్న రోగులను వైద్యులు బాగా చూసుకుంటున్నారని, ముఖ్యంగా గైనిక్ వార్డులో వైద్య సేవలు చాలా బాగా అందిస్తున్నారని వారు సంతృప్తి వ్యక్తం చెందడం జరిగిందన్నారు... వైద్యులు బాగా సేవలు అందజేస్తే ప్రజల బాగా ఆదరిస్తారని దీని ద్వారా అర్థమైందన్నారు. అక్టోబర్ నెలలో మొత్తం 293 ప్రసవాలు జరిగాయని, అందులో 235 సాధారణ ప్రసవాలు, 58 సిజేరియన్‌లు జరిగాయని సిజేరియన్ ప్రసవాలు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.ఆప్తమాలజీ విభాగంలో కూడా ఆపరేషన్ లు బాగానే జరుగుతున్నాయని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషఫణి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ కో ప్రాజెక్టు సందర్శన

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ ః** మండలంలోని గ్రీన్ కో ప్రాజెక్టును భారత సివిల్ సర్వీస్ అధికారుల బృందం మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా హైడ్రో విండ్ పవర్ ప్రాజెక్టుల గురించి కంపెనీ యాజమాన్యంతో వివరాలను అడిగి వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య సిబ్బంది, మండల తహశీల్దార్ విద్యాసాగర్, ఇంచార్జ్ ఎంపిడిఓ జీవి రమణయ్య, హుసేనాపురం పంచాయతీ సెక్రటరీ ప్రాజెక్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రోజు నాణ్యతతో కూడిన భోజనాన్ని ప్రజలకు అందించాలి

-అన్న క్యాంటీన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** అన్న క్యాంటీన్లలో ప్రతి రోజు నాణ్యతతో కూడిన భోజనంను ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్‌డా.ఏ.సిరి అన్నక్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ ఉన్న అన్న క్యాంటీన్‌ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ల ద్వారా అందచేస్తున్న భోజనం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని కలెక్టర్ తెలిపారు. అక్కడే భోజనం చేస్తున్న ఎమ్మిగనూరు చిన్న కమేలి విధికి చెందిన వలి బాషా, మహబూబ్ బాషాలతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఇక్కడికి వచ్చి భోజనం చేస్తారా.. భోజనం రుచిగా ఉంటుందా.. సరిపోయేంత భోజనం పెడుతున్నారా క్యాంటీన్ను శుభ్రంగా ఉంచుతారా.. అనే విషయాలను కలెక్టర్ వారిని ఆరా తీశారు. భోజనం రుచిగాపెడుతున్నారని,సరిపోయినంతపెడుతున్నారని,క్యాంటీన్‌శుభ్రంగా ఉంచుతున్నారని, ప్రతిరోజు ఇక్కడే భోజనం చేస్తామని చాలా బాగుంటుందని కలెక్టర్ కి తెలిపారు. అనంతరం కలెక్టర్ నేరుగా భోజనం వండిస్తున్న ప్రదేశం వద్దకి వెళ్ళి అన్నం, పప్పు, సాంబార్, కర్రీలను పరిశీలిస్తూ, అక్కడే ఉన్న అన్న క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడారు. అన్న క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నారని ఇదే విధంగా కొనసాగించాలని కలెక్టర్ అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్


విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఏ సిరి,


ఎస్‌సి హాస్టల్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

**కోడుమూరు, మేజర్‌న్యూస్ ః** పట్టణంలోని కొండపేటలో ఉన్న బిసి, ఎస్‌సి బాలికల వసతి గృహాలను జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహాల్లో కలెక్టర్ విద్యార్థులకు వడ్డించే భోజనాన్ని, వసతి గృహాల భవనాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హాస్టల్ వార్డెన్‌లకు సూచించారు. విద్యార్థినీలు బాగా చదివి పదిలో మంచి మార్కులు సాధించాలన్నారు. ఎస్‌సి బాలికల వసతి గృహంలో భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, పెచ్చులూడుతున్నాయని కలెక్టర్ దృష్టికి విద్యార్థినీలు తీసుకెళ్లారు. కలెక్టర్ వెంట ఎస్‌సి, బిసి హాస్టల్ వార్డెన్లు శిరీష, షాహినూర్ బేగంలు వున్నారు.

# రైతులు తమ పంటకు తామే ధర నిర్ణయించే స్థాయికి ఎదగాలి


కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అవలంభించి తమ పంటకు తామే ధర నిర్ణయించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని క్రాంతినగర్‌లో డిపియంయు ఆధ్వర్యంలో జరుగుతున్న టీ ఐసిఆర్‌పి ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అవలంభించి తమ పంటకు తామే నిర్ణయించి మార్కెటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. జిల్లాలో ఒక లక్ష ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం విస్తరింపచేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం, వ్యవసాయ శాఖలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. 50వేల మంది రైతులు మాత్రమే పాక్షికంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంభిస్తుండగా పూర్తిగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు 6వేల మంది ఉన్నారన్నారు. ప్రతి టి ఐసిఆర్‌పి ఒక ఆదర్శ రైతుగా ఎదిగి ఇతరులను ప్రకృతి వ్యవసాయం వైపు మార్చేలా ప్రేరేపించాలన్నారు. పురుగు తెగుళ్ల నివారణకు రసాయనాల బదులు కషాయాలు వాడాలన్నారు. రైతు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి మద్దిలేటి, డిపిఎం శ్రీనివాసులు, ఏడిపిఎం అబ్దుల్ సలాం, జిల్లా ఎన్‌ఎఫ్‌ఏలు, డిటిటిలు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి స్కూల్‌లో దొంగతనం

ః– రూ.30వేలు నగదు, కెమెరా, సెల్‌ఫోన్లు చోరీ ః– పోలీసుల అదుపులో నింధితుడు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః**

నగరంలోని 2వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న శ్రీలక్ష్మి స్కూల్‌లో అర్ధరాత్రి గుర్తుతెలియని యువకుడు స్కూల్‌లోకి ప్రవేశించి రూ.20వేలు నగదు, కెమెరా, సెల్‌ఫోన్‌లను దొంగలించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శ్రీలక్ష్మి స్కూల్‌లో కల్లూరుకు చెందిన గణేష్ అనే యువకుడు స్కూల్‌లోకి ప్రవేశించి ఆఫీస్ రూంలో ఉన్న రెండు సెల్‌ఫోన్లు, ఒక వీడియో కెమెరా, రూ.30వేల నగదును ఎత్తుకెళ్లాడు. విషయం తెలుసుకున్న స్కూల్స్ యజమాని దీక్షిత్ 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేయగా ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు చాకచక్యంగా దొంగను అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం.